ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 28-10-2025 | పేజీలు: 16



## సరిహద్దు రాష్ట్రములో చకనైనాకనువిందు

# సహస్ర కుండ్ జలపాతం.

చారిత్రక ఇతిహాసమున్న పర్యాటక ప్రదేశం.

2లో






## జిల్లా పోలీసు కార్యాలయంలో

# మెగా రక్తదాన శిబిరం.

- స్వయంగా రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీ.
- జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు.
- తండోప తండాలుగా తరలి వచ్చిన రక్త దానం చేస్తున్న ప్రజలు.
- వ్యాపార వేత్తల నుండి ఆటో యూనియన్ల దాకా.
- 350 కి పైగా ప్రజలు రక్తదానం
- పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారికి గౌరవప్రదంగా నివాళులు
- ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది.
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

4లో

# వలపు వలతో ఎనిమిది లక్షల స్వాహా

- గొంతు మార్చి, ప్రజలను ఏమా ర్చి మోసం చేస్తున్న ఘరానా మోసగాడి అరెస్ట్
- అమ్మాయిల గొంతుతో మాట్లా డుతూ సైబర్ మోసం చేస్తూ ప్ర జలను బురిడీ కొట్టిస్తున్నఘరా నా ముఠా అరెస్ట్
- రూ 1.5 లక్షలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- రెండు రోజుల్లో చేదించిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు
- నల్గొండలో ముగ్గురు నిందితు లను అరెస్టు చేసిన జిల్లా పోలీస్
- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి
- చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ సెల్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి)**

సూర్య పేట జిల్లా, మఠంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మాలోత్ మంజి ఏ కృష్ణవేణి, బుక్యగ ణేష్,రూపవత్ శ్రావణ్ కుమా ర్ లు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఎం లక్ష్మీకాంత్ ఫిర్యా దు మేరకు గత 25 న ఆదిలా బాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. స్థానిక ఆదిలాబాద్ ఒ కటి ఒకటైన పోలీస్ స్టేషన్‌లో

మిగతా 7లో

# సరిహద్దు రాష్ట్రములో చకనైనా కనువిందు చేసే సహస్ర కుండ్ జలపాతం.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం సప్తగుండాల సీమగా తెలంగాణ వాసులకు సుపరిచితమే.తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకా పరిధిలో సహస్ర కుండ్ జలపాతం ఎంతో ప్రసిద్ధి చెందింది.ఈ సహస్ర కుండ్ జలపాతం నాందేడ్, యావత్మల్ జిల్లాలను వేరుచేసే పెన్గంగా నడిపై ఉంది. కిన్వట్ తాలూకాలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతానికి పర్యాటకులు నిత్యం వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూఉంటారు.వర్షం కురిసే దినాలలో ఈ సుందర దృశ్యం చూపరులకు కనువిందు చేస్తుంది. సహస్ర అంటే సంస్కృత పద బాషలో వేయి అని అర్థం కుండ్ అనగా చెరువు వేయి చెరువులను తలపించే జలపాతం అని దీనర్థం. పెన్గంగా నది కూడా ఒక జీవనదిగా చెప్పవచ్చు. ఈ నది అజంతా ప్రాంతం వద్ద మొదలై బుల్డానా, హింగోలి, నాందేడ్, యావత్మాల్, తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు గుండా ప్రవహించి మహారాష్ట్రలో కి వెళ్లి చంద్ర పూర్ జిల్లాలో వార్ధ నదిలో కలసిపోతుంది. ఈ పెన్గంగా నదిపై ఉన్న సహస్ర

**కుండ్జలపాతం కుసంబం దించిన ఒక చారిత్రక కథ**

కూడా ఉంది. నాందేడ్ జిల్లాలోని మహెూర్ పుణ్య క్షేత్రం చాలా మందికి తెలిసే ఉంటుంది. ఒకప్పుడు మహెూర్ పుణ్య క్షేత్రం తెలంగాణ దేశంకు ఉత్తర సరిహద్దు ద్వారం తూర్పున చంద్రాపూర్, గడ్చిరోలి ప్రాంతం మహెూర్ వరకు(నిజాంకాలంనుంచిసరిహద్దువరకు )హైదరాబాద్ టు మహెూర్ వరకు బస్సులను నడిపించే వారు. మహెూర్లో కొన్ని రోజులు శివాజీ మహారాజ్ కూడా ఉన్నారని చెప్తారు. మహెూర్లో ఆయన కోట కూడా ఉంది. ఇదంతా ఎందుకు చెప్పడం ఎందుకనగా ఇక్కడే మహెూర్ పుణ్య క్షేత్రంలో త్రిమూర్తులను అనసూయ మాత ఆమె భక్తితో చిన్న పిల్లలుగా చేసి జోలపాట పాడినదని ఇక్కడి చారిత్రక విశేషం.మహెూర్లో దత్తత్రేయుడు త్రిమూర్తులు కల్సినరూపం మూడు తలలతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. మహెూర్ గుట్ట మీద దత్తుడు కాకుండా జమదగ్ని మహర్షి, రేణుక ఎల్లమ్మ కూడా కొలువైన ప్రదేశం. పంచాపాండవులు ఉన్న గుహలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా నాందేడ్ జిల్లా మొదలుకొని నిర్మల్ నుంచి మహెూర్ గుట్టలు ఈ ప్రాంతం మొత్తం సయ్యాద్రిపర్వత శ్రేణులు అని, దండకారణ్యం అని అంటారు. రాముడుసీతా సమేతంగా తిరిగిన ప్రదేశం. అదేవిదంగా పంచపాండవులు ఈ అరణ్యంలో తలదాచుకొన్న అటవీ. అందుకే ఇక్కడి ప్రతీ పంట చెలల్లో రైతులు ఉగాది పర్వదినం నాడు వారి పొలంలో పండగ రోజు భూమిని పూజిస్తూ పాండవులను రాళ్ళతో చేనులో ఏదేని చెట్టు మొదలు వద్ద ఏర్పాటు చేసి పూజలు చేసి, టెంకాయలు కొట్టి, దుప దీపాలు వెలిగించివ్యవసాయం పనులు మొదలు పెడుతారు. ఈ పూజ విధానం అనాది నుంచి ఆనవాయితీగా వస్తుంది.పాండవులలో రెండవ వాడు ఐన భీమున్ని ఇక్కడ నివాసం ఉండే గిరిజన జాతులు ఐన గోండ్, నాయక్ పోడ్ వారు ప్రత్యేక పూజలు చేస్తారు. వారి కుటుంబం లో కూడా ఎక్కువగా భీముని పేర్లు పెట్టుకుంటారు. ఉదాహరణ కు గిరిజన ముద్దు బిడ్డా నిజాం సర్కార్ను ఎదిరించిన కుంరం భీం పేరులో కూడా పాండవుల లో రెండవ వాడు ఐన భీముని పేరు స్పష్టంగా అగపిస్తుంది. అతి బలం గల భీముడు అన్న గిరిజనులకు ఎంతో ఇష్ట దేవత అని చెప్పవచ్చు. రేణుక ఎల్లమ్మపుత్రులలో ఒకరైన పరశు రాముడు తల్లీ ఆజ్ఞతో ఆమెదాహం(నీటికష్టాలు )తీర్చుటకు



దక్షిన గంగా దేవిగా పిలువబడే గోదావరినదిని ప్రార్థించి ఆమె మెప్పుపొంది మహెూర్ క్షేత్రంకు తోలుకొని వెళ్తాడు.గోదావరి నడినుంచి ఒక పాయను పరశురామునికి కోసం గోదావరి (గంగమ్మ తల్లీ ) వదలి పెడుతుంది. ఆ సమయంలో గంగాదేవి పరశురామునికి ఒక షరతు విదిస్తుంది.అది ఏమంటే తను పరశురాముని తల్లీ రేణుక మాత దాహం తీర్చుటకు వస్తాను.కానీ,మీరు(పరుశు రాముడు)వెను తిరిగి చూడ కుండా ఉండాలి అని చెప్తుంది. సరే అని పరశురాముడు మాట ఇవ్వగా గోదావరి నది ఒక తన నీటినుంచి ఒక పాయ ను వదలి పెడుతూ రేణుకమ్మ దాహం తీర్చుమని సెలవిచ్చి, పైనుంచి పాయనువదలడంతో పై భాగం నుంచి దక్షిణగంగా (గోదావరి )వచ్చింది కాన పైన గంగా (పెన్ గంగా)నదిగా పేరు తో ప్రసిద్ధి చెందినది.గంగానది విధించిన షరతుకు ఒప్పుకున్న పరశు రాముడు పెన్గంగను వెంటపెట్టుకొని వెనుతిరుగ కుండా వస్తున్న క్రమంలో చెట్లు, చేమలు, గుట్టలు, రాళ్ళ రప్పల గలగల గంగమ్మ పరుగెత్తుకొని వస్తుంది. ఆ గంగమ్మ గలగల సవ్వడులు వింటూ పులకిస్తూ పరశురామయ్య తన తల్లీ దాహం తీరుస్తున్న ఆనందంలో పరవశం చెందుతూ ముందుకు సాగుతున్నవేల ఒక్కసారి గంగమ్మ చప్పుడు వినపడ లేదు.ఎందుకు వినపడలేదు అంటే ఆమె వచ్చేతోవలో రాళ్లు, రప్పలు, చెట్లు, చేమలు ఉన్నప్పుడు సవ్వడి వినపడింది. తీరా మైదానం ప్రాంతంలోకి ప్రవేశం చేసే సరికి గంగమ్మ సప్పుడు బంద్ఐనది. చప్పుడు వినపించినందున పరశురామయ్యకు అనుమానం వచ్చి గంగాదేవి తనకు ఇచ్చిన వాగ్దానం మర్చి పోయిందని, ఇంతవరకు వచ్చి తిరిగివెల్లిందని బావించి గంగాదేవి విధించిన షరతును మర్చిపోయి. వెనువెంటనే వెనుకాల తిరిగి చూశాడు.ఆ వెంటనే (గంగా )పెన్గంగాదేవి పరశు రాముని ఉద్దేశించి పరశురామ నేను విధించిన షరతును మర్చి వెనుతిరిగి చూశావు. నేను వెళ్లి పోతున్నాను అని చెప్తూ వెళ్తుంది.పరశురాముడు ముందే ముక్కోపి ఆయన గంగాదేవి వెళ్లి పోవడం భరించ పరశు రాముడు ఒకే సారి సహస్ర అంటే వేయి బాణాలు వదలిగంగానదిని అడ్డగిస్తాడు. ఆ వేయిబాణలతో వేయి చెరువులుగా (గుండాలు) వెలసినది. వేసవిలో పరశు రాముడు పెట్టిన అడుగులు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తాయని పర్యటనకు వచ్చే వారు చెప్తుంటారు.

# నేడు ఖానాపూర్ పట్టణ బస్టాండ్ ఏరియాలో విద్యుత్ కు అంతరాయం

**ఖానాపూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణ విద్యుత్ వినియోగదారులకు నేడు 28 మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా బస్టాండ్ ఏరియా, ఏఎంకే ఫంక్షన్ హాల్ ఏరియా, టవర్స్ కాలనీ బస్టాండ్కు చుట్టుపక్కల కాలనీ వాసులకు విద్యుత్ అంతరాయము ఉంటుందని విద్యుత్ అధికారి ఏ రామ్ సింగ్ తెలిపారు బస్టాండ్ ఏరియాలోగల రెండు ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన లైన్లు ప్రాథమికరణ పనులు పూర్తికాగా మిగిలిన ట్రాన్స్ఫార్మర్లు, రెన్యువేషన్ , ఆధునికరణ, పనులు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు రాబోవు రోజులలో ఎలాంటి అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఆధునీకరణ పనులు చేయడం జరుగుతుందని ప్రాంత వాసులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారి, ఎం రాంసింగ్ ప్రకటనలో కోరుతున్నారు.

# రక్తదానంలో 40 మంది ఖానాపూర్ పోలీసులు

**సీఐ అజయ్ కుమార్ వెల్లడి**



**ఖానాపూర్ అక్టోబర్ 27( ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా లో జరిగిన పోలీసుల రక్తదాన శిబిరంలో ఖానాపూర్ సర్కిల్ ఖానాపూర్ కడెం పెంబి దస్తూరాబాదు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 40 మంది పోలీస్ రక్తదానం చేశారని ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్ తెలిపారు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లాలో సుమారు 350 మంది రక్తదానం చేసినట్లు ఇందులో ఖానాపూర్ కు చెందిన 40 మంది ఉన్నట్లు అజయ్ కుమార్ అన్నారు ఖానాపూర్ ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తో పాటు ఇతర స్టేషన్లో ఎస్సైలు సిబ్బంది నిర్మల్ లో పాల్గొన్నట్లు తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ శివ కేశవ ఆలయాల్లో మంగళ హారతులతో మహిళల కార్తీక శోభ

**ఖానాపూర్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** మాసాల్లో కెల్లా పవిత్రమైన కార్తీక మాసంలో శివ కేశవ ఆలయాలకు బేధం లేకుండా శ్రీమహావిష్ణు లక్ష్మీనారాయణ లను ఇటు పార్వతి పరమేశ్వరులను అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే మాసంగా పిలవబడుతుంది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణం పద్మావతి నగర్‌లో గలశ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ప్రసన్నాంజనేయ శివ పార్వతులా లయంలో కార్తీక మాస మబ్బుల పూజలు ప్రారంభమయ్యాయి ఈ మాసంలో మొట్టమొదట సోమవారం కావడం వల్ల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివ కేశవ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు మంగళారతులతో చేసి తమ భక్తిని చాటుకున్నారు ఈ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మేల తాళాలతోకొద్ది దూరం ఊరేగింపు జరిపి ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల పల్లకి సేవ చేసి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో లక్ష్మీ గోదా సహిత వెంకటేశ్వర ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో ఆలయ



కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పట్టణంలోని అతి పురాతమైన శ్రీ రామాలయంతో పాటు మహాదేవ అన్నపూర్ణాలయంలోనూ ఘనంగా పూజలు నిర్వహించి శివలింగానికి పంచామృత అభిషేకాలను కీర్తి రాఘవ శర్మ పండితులు గావించారు ప్రతి సోమవారం మహాదేవ అన్నపూర్ణ శ్రీరామ్నగర్ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించడం జరుగుతుంది

# విజయవంతమైన రైతుల ధర్నా

**సోనాల అంతరాష్ట్ర రహదారి పై ధర్నా చేసిన రైతులు**

**రోడ్డు పైనే వంట వార్పు**

**ఎమ్మార్వో, ఏవో, సీఐహామీతో ధర్నా విరమించిన రైతులు**

**వేల సంఖ్యలో హాజరైన రైతులు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కొత్తగా ఏ ర్ప డిన సోనాల మండల కేం ద్రంలో సోమవారం అంతర్ రా ష్ట్ర రహాధారి రైతులు మహాధ ర్నా నిర్వహించారు. సోనాలలో సోయా, మొక్కజొన్న కొనుగో లు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు ఈ మహా ధర్నాను ని ర్వహించారు. పెద్ద ఎత్తునతర లివచ్చిన రైతులు రోడ్డు పై బై ఠాయించి రాస్తారోకో నిర్వహిం చారు. పెద్ద ఎత్తున ప్రభుత్వాని కి వ్యతిరేకంగా నినాదాలు చే శారు. సొనాలలో మొక్కజొన్న, సోయా కొనుగో లు కేంద్రాలు ఏ ర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు పైనే వంటావా ర్పు చేపట్టారు. రోడ్డు పైనే భో జనాలు ఆరగించారు. దీంతో రోడ్డు కు ఇరువైపులా వందలా ది వాహనాలు నిలిచిపోయా యి. దీంతో రవాణా పూర్తి గా రవాణా స్తంభించింది. వెంటనే బోథ్ సిఐ, స్థానిక ఎమ్మార్వో, మండల వ్యవసాయ శాఖ అధి కారులు వచ్చి జిల్లా అధికారు ల దృష్టికి తీసుకు పోయి సొనా ల లో మొక్క జొన్న, సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కు కృషి చేస్తామని హామీ ఇ చ్చారు. దీంతో రైతులు శాంతిం చి ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తు ల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు లు పండించిన సోయా, మొక్క జొన్న పంట చేతికొచ్చి ఒక ప క్క తడిచి పోతుంటే కాంగ్రెస్ ప్ర భుత్వం మాత్రం నిమ్మకు నీరె త్తినట్లు వ్యవ హారిస్తుందని ఆ రోపించారు.



గతంలో సోనాల లో గత పది సంవత్సరాలు కే సీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కొ నుగోలు కేంద్రం ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు దాన్ని కొనుగో లు చేసిందని, పది నుంచి 20 రోజుల్లోనే డబ్బులు వేసేవార ని, ఇప్పుడు మాత్రం రాష్ట్ర ప్ర భుత్వం కొనుగోలు చేయడాని కి ముందుకు రాకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి నిబంధ న లేకుండా కొనుగోలు చేయా లని, రైతులకు రావలసిన రై తుబంధు విడుదల చే యాల ని, పత్తి పంటను పాత పద్ధతి ద్వారానే కొనుగోలు చే యాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ముత్తన్న, జ నార్ధన్, ఇర్ల అభిలాష్, భీంరా వు పాటిల్, యల్ల సుధీర్ రెడ్డి, హరీష్, లంక లలిత, రామ్ కి షన్, వినోద్, సంజీవ రెడ్డి, సు గుణాకర్ తుల అభిలాష్, రాజ న్న, ప్రదీప్, కృష్ణ, ఈశ్వర్, సం తోష్, ఇర్ల శ్రీధర్, నవీన్, శ్రీ కాంత్, విట్టల్, మహేష్, ఆసి ఫ్ షేక్, శ్రీనివాస్, ఏవిధ గ్రామా ల రైతులు ,తదితరులు పాల్గొ న్నారు.






# కవి,మృదుబాషిచట్ల గజ్జా రాంకు రాష్ట్ర స్థాయి విశిష్ట సాహితి పురస్కారం-2025

**బజార్ హత్నూర్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** కీర్తి శేషులు అమృత, బక్కయ్య పుణ్య దంపతుల పుత్రుడు కవి, మృదుబాషి, అజాత శత్రువు బజార్ హత్నూర్ వాసి, ఎంపీడీఓగా పదవి విరమణ పొందిన చట్ల గజ్జారాం (ఎంపీడీఓ నిర్మల్ )కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన తన సొంత పనులలో నిమగ్నం ఉంటూనే కవిత్వం, రచనల పై అమితాసక్తితో జానావళికి ఉపయోగంలోకి వచ్చే రచనలు చేస్తున్నారు. పదవి విరమణ పొందిన పిదప మరింత ఆసక్తితో ఆయన కలానికి పదును పెట్టి రచన చేస్తున్నారు. ఆయన ఇదివరకే రచించిన"కౌమారామృతశతకం","కిశోరగాంధీయం" "ఇరు సంజల జిలుగులు" అనే వచన కవితల కావ్యాలకు, అట్లే ఇటీదవల "టీనేజర్స్ మోటివేషనల్ " యూట్యూబ్ ఛానల్ వీడియోస్ ప్రారంభం చేసి విశ్రుత పరిచారు. ఆయనచేస్తున్న సాహిత్యసేవనుగుర్తించి"రాష్ట్రస్థాయి విశిష్ట సాహితీ రత్న పురస్కారం-2025" తో పాటే మా ప్రాణం అనే సాహిత్య కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వారు, గుర్తింపు పత్రం, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తనకు గౌరవం ఇచ్చి సత్కారం చేసిన క్లబ్ వారికి చట్ల గజ్జరామ్ ధన్యవాదములు తెలుపుతూ దీనితో రచన చేసే బాధ్యత మరింత పెరిగిందని, జీవితంలో జనం కోసం ఉపయోగపడే మరిన్ని రచనలు చేస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, సాహిత్య ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ సభ్యుల రక్తదానం



**నిర్మల్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు వారి తరఫున నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మహా రక్తదాన శిబిరం కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ తాజుద్దీన్, మొహమ్మద్ అహ్తేషాం,నాయీమ్, తదితరులు బ్లడ్ డొనేట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ ఇమ్రాన్ ఉల్లా, నరేందర్, సలీం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ అర్షద్ ఉద్దీన్, ముహమ్మద్ నవీద్, తదితరులు ఉన్నారు...





## దేగామలో మిగిలిన ముంపు ఇళ్ల గుర్తింపు సర్వే చేసిన రెవిన్యూ శాఖ.

**బజార్హత్నూర్,అక్టోబర్27(ప్రజాజ్యోతి ):** బజార్ హత్నూర్ ప్రాజెక్టు పై భాగంలో ప్రాజెక్టు కట్టే సమయంలో దేగామ గ్రామంను పూర్తిగా ముంపు గ్రామంగా గుర్తిస్తూ నిరాశ్రాయులైన వారికి ఆశ్రయం కల్పిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న సమయం లో చిన్న నీటిపారుదల శాఖ అధ్వర్యంలో ఈ బజార్ హత్నూర్ ప్రాజెక్టు నిర్మాణం చేశారు. అప్పటి నుంచి అంచలంచెలుగా ముంపు ప్రాంతం గుర్తిస్తూసమీపంలో గల చిన్న దేగామలో ఇళ్ళు కోల్పోయిన వారికి ఇళ్ళు, ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇప్పటికి మూడు విడతలుగా దేగామ వాసులకు ఆశ్రయం కల్పించారు. 75 %పూర్తి అయినది. ఇక మిగిలిన 25%పూర్తి కాక ఆందోళన చెందుతూ ప్రతీ వర్షా కాలంలో, తెలంగాణ వచ్చిన పిదప కూడా ప్రతీ ప్రభుత్వ అధికారులకు, నాయకులకు, కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో సోమవారం రోజు ఎట్టకేలకు రెవిన్యూ శాఖ చివరి అంకం ప్రజల కోసం సర్వే చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షం కారణంగా దేగామను పూర్తి ముంపు గ్రామంగా గుర్తించి వారిసమస్యను శాశ్వతంగాదూరంచేయాలనికోరుతున్నారు. ముంపు బాధితుల గుర్తింపులో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్, సర్వేయర్ బాపూరావ్,జి పి ఓ అనసూయ,కారోబారి గంగాధర్, మాజీ సర్పంచ్, ఉయిక సుదర్శన్, ముంపు బాధితులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

**ఖానాపూర్ అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణం శాంతినగర్ కు చెందిన కోమట్పల్లి నడిపి పోశెట్టి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు గత కొంతకాలంగా టీబి వ్యాధితో బాధపడుతూ తాగుడుకు బానిస అయ్యాడని గాంధీనగర్ సమీపంలోని అడవిలో జీవితంపై విరక్తి చెంది ఓ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఏమ్మెల్యే పరామర్శ

**నిర్మల్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్ జి గ్రామానికి చెందిన ధర్మరాజు కుమార్తె శాన్విత ప్రమాదవశాత్తు మరుగుతున్న పప్పు లో పడిపోవడంతో తీవ్రంగా గాయాలవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని రెయిన్ బో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేడు ఆసుపత్రికి వెళ్ళి బాధిత చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మండల నాయకులు సవీన్, ప్రవీణ్ పటేల్, ప్యాట్ల రాజారెడ్డి , ఉదయ్, విలాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం.





**నిర్మల్, అక్టోబర్27, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఎస్పీ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ , నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన కూడా రక్తదానం చేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ ప్రజలు తరలివచ్చారు. రక్తదానంలో వ్యాపారవేత్తలు, రైతులు, ముఖ్యంగా యూత్, ఆటో యూనియన్లు, 30 మందికి పైగా జిల్లా మెడికల్ హెల్త్ ఆర్గనైజేషన్ సిబ్బంది వంటి విభిన్న వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం. ఈ మెగా రక్తదాన శిబిరంలో నిర్మల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తానూర్, భైంసా, లోకేశ్వరం, కాల్వ,జాం, సారంగాపూర్ దస్తూరాబాద్, కడెం,ఖానాపూర్, పెంబి వంటి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి, పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే కొత్త జీవితం ఇవ్వడమే. రక్తదాతలు సమాజంలో నిజమైన దేవుళ్లు అని ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది అని పేర్కొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ , నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన , ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులను ఇచ్చే హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఉద్యాన శాఖ పెద్ద ఎత్తున ప్రోత్సాహకం.

- ఉద్యాన శాఖ అధికారి క్రాంతి కుమార్

**బజార్ హత్నూర్, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి)::** జాతీయ సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ - 2025 పథకంలోభాగంగా ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన శాఖ కు 1000 ఎకరాల్లో హైబ్రిడ్ కూరగాయల సాగును విస్తరించడానికి లక్ష్యం నిర్దేశించబడింది. తద్వారా కూరగాయల ధరలను నియంత్రించి జిల్లా ప్రజలకు అందుబాటు ధరలలో కూరగాయలు ఉంటాయి. ఈ పథకంలో భాగంగా హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఎకరానికి రూపాయలు 9600 ప్రోత్సాహకంగా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయబడుతుంది.గరిష్టంగా రైతుకు ఐదు ఎకరాల వరకు అందించబడుతుంది. నాణ్యమైన టమోటా,వంకాయ, మిరప, క్యాబేజీ, కాలీఫ్లవర్ కూరగాయల నారు ఉద్యాన శాఖ చే లైసెన్స్ పొందిన నర్సరీ నుంచి రైతులు తీసుకోవాలి.ఆసక్తి కల రైతులు పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ కాపీ మరియు లైసెన్స్ కలిగిన సరైన విత్తన లేదా కూరగాయల నారు బిల్లు, ఎరువులు పురుగు మందుల బిల్లుతో స్థానిక ఉద్యాన విస్తరణ అధికారులను సంప్రదించగలరని ఉద్యాన అధికారి కే క్రాంతి కుమార్ తెలిపారు. క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారుల సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. బోథ్ భూమయ్య 94402 03768 గుడిహత్నూర్ గణేష్ 7989161259 జైనథ్ సతీష్ 8106048139 తాంసి శైలజ 9492605546

## జిల్లా మద్యంలోలక్కీ మహిళలలు







**ఖానాపూర్ అక్టోబర్ 27( ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఎక్సైస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మద్యం టెండర్లను సోమవారం నిర్మల్ జిల్లా కార్యాలయంలో వివిధ మద్యం షాపులకు నిర్వహించిన లక్కీ డ్రా లో మహిళల దక్కడం గమనార్హం జిల్లాలోని గుర్రాల హారిక లక్ష్మణ్చందా,పొనకల్ ఏకంగా రెండు గ్రామాల్లో రావడం ఖానాపూర్ పట్టణానికి చెందిన ఆడపడుచు తోట ప్రియాంకకు కన్నాపూర్,ప్రేమలత కడం మద్యం షాపుల్లో లక్కీ సాధించి ఎన్నడు చేయని మద్యం వ్యాపారానికి శ్రీకారం చుట్టారు అలాగే ఖానాపూర్ పట్టణంలో గల మూడు షాపులకు గోసంపల్లి చెందిన దినేష్,చైర్మన్ శ్రీనివాస రెడ్డి,పుప్పల శంకర్ లకు దక్కింది ఏది ఏమైనా మద్యం లక్కీ టెండర్లు మహిళలకు దక్కడం గమనార్హం

# నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి






జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లాలో నవజాత శిశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు చే పట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన నూతన శిశు సంరక్షణ శిక్షణ కార్యక్రమా న్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించేందుకు వైద్యులు, న ర్సింగ్ సిబ్బంది మరింత అంకి తాభావంతో, నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా లో గిరిజన ప్రాంతం అధికంగా ఉండటం, పలు భౌగోళిక, సా మాజిక సవాళ్లు ఉన్నా వైద్య బృందం అహర్నిశలు కృషి చే స్తోందని తెలిపారు. ఇప్పటికే వైద్య శాఖ చేపడుతున్న చర్య ల వలన మాత, శిశు, బాల మ రణాలు గణనీయంగా తగ్గాయ న్నారు. ప్రతి ప్రసవ కేంద్రంలో, ప్రతి జనన సమయంలో నా ణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించా రు. నవజాత శిశు మరణాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యం గా ఐసీఎంఆర్ కార్యక్రమం లో భాగంగా రిమ్స్ ఆదిలాబాద్, నిలోఫర్, ఏఐఐఎంఎస్ ఆసు పత్రులు, హైదరాబాద్ సహకా రంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నా రని, ఈ శిక్షణ ద్వారా వైద్యు లు, నర్సింగ్ సిబ్బంది ప్రతి శి శువుకూ సమయానికి సురక్షిత సేవలు అందించే నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నా రు. క్షేత్ర స్థాయిలో ప్రతి వైద్యు డు, నర్సు ఈ శిక్షణలో నేర్చుకు న్న అంశాలను ఆచరణలోకి తీసుకురావాలని, ప్రతి శిశువు కు సమయానికి అవసరమైన ప్రాణరక్షక సేవలు అందేలా కృ షి చేయాలని కలెక్టర్ సూచిం చారు. అనంతరం శిక్షణలో న వజాత శిశు పునరుద్ధరణ, త ల్లిపాలు అందించే ఉత్తమ పద్ధ తులు, కంగారూ మదర్ కేర్, సంక్రామణ నియంత్రణ విధా నాలు వంటి అంశాలపై నిపు ణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, డా. ధన్నిగై నాథన్, వైద్యులు, నర్సింగ్ అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని జిల్లా కలె క్టర్ రాజార్షి షా తెలిపారు. కలె క్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎం ఎస్ ఎన్ లా బొరేటరీస్‌లో ఉద్యోగాలకు ఎం పికైన 17 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లా ఉపాధి కార్యాల యం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 50 మంది యువకు లు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 17 మంది అభ్యర్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులై ఎం ఎస్ ఎన్ లాబొరేటరీస్‌లో నియామకం పొందినట్లు తెలిపారు. పటాన్ చేరు (సంగారెడ్డి)లో ఉన్న ఈ ప్రముఖ ఔషధ తయారీ సంస్థ లో నియామకం పొందిన వారి కి ఉచిత వసతి, భోజనం, ర వాణా సౌకర్యాలు కల్పిస్తున్న ట్లు ఆయన పేర్కొన్నారు. ఇది జిల్లా యువతకు ఒక మంచి అవకాశం అన్నారు. జిల్లాలో మరిన్ని యువతకు ఉపాధి అ వకాశాలు కల్పించే దిశగా జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా ఇ లాంటి కార్యక్రమాలు కొనసాగు తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి క ల్పన అధికారి మిల్కా, ఎం ఎ స్ ఎన్ లాబొరేటరీస్ హెచ్. ఆ ర్. సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయిం పుకు లక్కీ డ్రా

పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ

40 షాపులకు గానూ 34 షాపు లకే డ్రా

మరో ఆరు షాపులకు రీ టెండ ర్

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధిం చిన లాటరీ ప్రక్రియను సోమ వారం స్థానిక రత్న గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పార దర్శకంగా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెం ట్ హిమశ్రీ, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధి కారులు పాల్గొన్నారు. ఎక్సైజ్ పాలసీ (2025%-%2027) ప్ర కారం మొత్తం 40 మద్యం షా పుల కేటాయింపులో, 34 షా పులు లక్కీ డ్రా ద్వారా కేటా యించబడ్డాయి. 10 కంటే త క్కువ దరఖాస్తులు వచ్చిన షా పులకు డ్రా నిర్వహించకుండా, వాటి కోసం మళ్లీ రీ-టెండర్ నోటిఫికేషన్ జారీ చేయనున్న ట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి షా పుకు సంబంధించిన దరఖాస్తు ల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. డ్రా ప్రారంభం నుంచి ముగింపు వ రకు మొత్తం ప్రక్రియను ఫోటో, వీడియో రికార్డింగ్ చేయడం ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటు వంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు అధికారులు పక డ్బందీ ఏర్పాట్లు చేశారు. భద్ర తా పరమైన దృష్ట్యా భారీ పో లీసు బందోబస్తు కూడా ఏర్పా టు చేశారు. లక్కీ డ్రాలో ఎంపి కైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లిం పునకు అవసరమైన సదుపా యాలను వేదికపైనే కల్పించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ క్సైజ్ అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతులతో చర్చించి పత్తి కొనుగోలు సమస్య పరిష్కారం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు అంశంపై జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి సోమవారం ఏర్పాట్లను పరిశీలించి రైతులతో మాట్లా డారు. జిల్లాలో మార్కెట్ యా ర్డ్ పరిధిలో మొత్తం 17 ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతుల సమ స్యలపై అధికారులు, మిల్లుల యజమానులు, రైతులు కలిసి రెండు గంటల పాటు చర్చించి ముఖ్యమైన నిర్ణయాలు తీసు కున్నారని చెప్పారు. 12 శాతం తేమ కలిగిన పత్తిని నేరుగా సీ సీఐ కొనుగోలు చేస్తుందని,12 శాతం పైగా తేమ ఉన్న పత్తిని మాత్రం సోమవారం మాత్రమే ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు రూ. 6,950 ధరకు కొనుగోలు చే యాలని నిర్ణయించడం జరిగిం దని తెలిపారు. రైతుల సౌక ర్యార్థం జిల్లా యంత్రాంగం ప లు ఏర్పాట్లు చేపట్టిందని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రై తులు పత్తిని తగిన రక్షణ చ ర్యలతో మార్కెట్ కు తీసు కు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశా రు. రైతుల కోసం మార్కెట్ యార్డ్ లో భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శాసనసభ్యులు పా యల్ శంకర్ మాట్లాడుతూ, రై తుల కోసం జిల్లా కలెక్టర్ చేసిన చర్యలు ప్రశంసనీయం అని అ న్నారు. మార్కెట్ యార్డ్ లో భో జన సదుపాయం, ఇతర అవ సరమైన ఏర్పాట్లు చేయడం ప ట్ల కలెక్టర్ కు ధన్యవాదాలు తె లిపారు. రైతులందరూ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకా రం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ నో డల్ అధికారి కేశవులు, మా ర్కెటింగ్ ఏడి గజానంద్, వ్యవ సాయ, మార్కెటింగ్ శాఖల అ ధికారులు, రైతు సంఘాల ప్రతి నిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**నిర్మల్, అక్టోబర్ 27.(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు హైదరాబాద్ నుండి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురిసిన నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ కవర్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాను తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ నిలిపివేయాలని, కోతపడ్డ ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జరుగుతుందని, కౌలు రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిహద్దు జిల్లాల్లో అప్రమత్తంగా ఉండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు వంటి పంటల అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేడ్ '%ూ%' రకం ధాన్యానికి క్వింటాలుకు 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు. అదనంగా సన్న వడ్లకు క్వింటాలుకు 500 ప్రోత్సాహక రుసుము అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

# వరి ధాన్యం, పత్తి కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర నీటి పారు దల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించాలని తె లంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుం డి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ల తో కలిసి జిల్లా కలెక్టర్లు, అదన పు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మా ట్లాడుతూ, తుఫాను ప్రభావం తో అకాల వర్షాలు కురిసిన నే పథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్య లు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పా లిన్ కవర్లు, ప్యాడీ క్లీనర్లు, తే మ యంత్రాలు సమృద్ధిగా అం దుబాటులో ఉంచాలని సూ చించారు. వ్యవసాయ, మార్కె టింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మా ట్లాడుతూ, తుఫాను తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ నిలిపివేయాలని, కోతపడ్డ ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలి పారు. రైతులు నష్టపో కుండా అవసరమైన చర్యలు తీసుకో వాలని, కొనుగోలు ప్రక్రియ సా ఫీగా సాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయం చేసుకో వాలని సూచించారు. పత్తి కొ నుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జరుగుతుందని, కౌలు రైతులు కూడా వ్యవసాయ వి స్తరణ అధికారుల సహాయంతో తమ వివరాలు నమోదు చేసు కోవాలని తెలిపారు. వరిధా న్యం, పత్తి తేమ శాతం నిబంధ నలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. అలాగే సరి హద్దు జిల్లాల్లో అప్రమత్తంగా ఉండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీ న్, కందులు, పెసలు వంటి పం టల అక్రమ రవాణా జరగకుం డా కఠిన చర్యలు తీసుకోవాల ని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, వర్షాల కారణంగా ధాన్యం తడ వకుండా రక్షణ చర్యలు చేప ట్టాలని సూచించారు. గ్రేడ్ 'ఎ' రకం ధాన్యానికి క్వింటాలుకు 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధర నిర్ణయిం చబడిందని తెలిపారు. అద నంగా సన్న వడ్లకు క్వింటాలు కు 500 ప్రోత్సాహక రుసుము అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మా ట్లాడుతూ, ప్రభుత్వ మార్గద ర్శకాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. వరి ధాన్యం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా కనీస మౌలిక వసత లు కల్పించి, ప్యాడీ క్లీనర్లు, టా ర్పాలిన్ కవర్లు వంటి సదుపా యాలు అందుబాటులో ఉంచి నట్లు వివరించారు.



# యువకులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దు

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి) :** యువకులు క్షణికావేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని మహిళా సంఘం అధ్యక్షురాలు ముని భర్తీ నిర్మల అన్నారు. సోమవారం రోజున ద సామాజిక పరివర్తన మహిళ సంక్షేమ సంఘం వాళ్లు లక్ష్మణ చాంద మండలం మునిపెల్లి గ్రామానికి చెందిన యువకుడు గొర్రె సాయిరాజ్ (19) చిన్నతనంలో తండ్రిని కోల్పోయారు ఆర్థిక ఇబ్బందులతో ఎలాంటి ఉపాధి లేక శనికావేశంలో మొన్న రాత్రి చనిపోతానని ఇంటి నుంచి బయటకు వెళ్లడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు అయిన తాజా మాజీ ఉపసర్పంచ్ రాంపల్లి రమేష్ గ్రామ యువకులు కలిసి సంఘటన స్థలానికి వెళ్లి యువకుడ్ని సురక్షితంగా కాపాడినారు. ఈ విషయం తెలుసుకున్న మహిళా సంఘం వాళ్లు ఈ రోజు ముని పెల్లి గ్రామానికి వచ్చి మాజీ ఉప సర్పంచ్ రమేష్ ను సన్మానించి ఆ యువకుడు యొక్క పుట్టినరోజు మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా సంఘం చైర్ పర్సన్ మునిబర్తీ నిర్మల ముని పెల్లి లో మాట్లాడుతూ యువకులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని ఆత్మహత్యలు చేసుకోవడం మంచిది కాదని భవిష్యత్తు గురించి తల్లిదండ్రుల గురించి ఆలోచించాలని శనికావేశంలో ఇలా చేసుకోవద్దని తెలియజేశారు. ఉప సర్పంచ్ రమేష్ ను అలాగే గ్రామ యువకుల్ని ఆమె అభినందించారు. ఇట్టి ఈ కార్యక్రమంలో మహిళా సంఘం చైర్ పర్సన్ మునిబర్తి నిర్మల, వైస్ ప్రెసిడెంట్ వరమాల,కోశాధికారి కుంబాజి రాణి, సభ్యులు వాల్గోజీ శాంతాబాయి, ముని పెల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ రాంపల్లి రమేష్, లింగారెడ్డి, రాజారెడ్డి, యువకులు సాయి గౌడ్, అశోక్, గణేష్, మహిళలు గంగవ్వ, సాయవ్వ, సులోచన, పద్మ, లక్ష్మి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వద్యాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి) :** లక్ష్మణ చాంద మండలంలోని వద్యాల్ గ్రామానికి చెందిన నల్ల వినయ్ రెడ్డి వద్యాల్ నివాసి హైదరాబాదులో నివాసం ఉంటున్న కారణంగా అభిమానంతో ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు 8 వేల రూపాయల విలువచేసే బూట్లను సోమవారం రోజున ఆయన గ్రామస్తులకు అంద చేయగా వారు పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయన్న, రమణ, ప్రణయ్, శ్రీనివాస్, నరేష్, డిన్ను, వినయ్, అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## రైతులకు మద్దతు ధర లభించేలా కృషి

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** పండించిన పత్తి, సోయా మొక్కజొన్న పంటలకు మద్దతు ధర లభించేలా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ పేర్కొన్నారు. ఆ దిలాబాద్ వ్యవసాయ మార్కె ట్ యార్డులో సోమవారం మొ క్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా తూకం కంటాలకు ప్రత్యేక పూజలు చేసి, పంటను మార్కెట్ కు తీసుకువచ్చిన తొ లి రైతును సన్మానించి కొనుగో ళ్లను లాంచనంగా ప్రారంభిం చారు. క్వింటాలు మొక్కజొన్న పద్ధతు ధరరూ.2400 ఉంది. ాఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగో లు చేపడు తున్నాయని తెలి పారు. మద్దతు ధర కంటే త క్కువగా వ్యాపారాలు కొనుగో లు చేస్తున్నారని రైతులు పే ర్కొంటున్నారని, మద్దతు ధర లభించేలా కృషి చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో డిసి సిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మార్కెట్ అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారం భానికి ఎమ్మెల్యే కృషి

**అధికారులు వ్యాపారస్తులతో సమావేశమై సమస్య పరిష్కారం**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ యార్డులో తొలిరోజే పత్తి కొనుగోళ్ల లో ప్రతిష్టంభన నెల కొంది. కొనుగోలు ప్రారంభమైన కొద్దిసేపటికి తేమ శాతం సాకు తో సిసిఐ కొనుగోలు నిలిపివే యడంతో రైతులు ఆందోళన దిగారు. దీంతో విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ మార్కెట్ యార్డుకు వె ళ్లి స్థానిక రైతులు, అధికారులతో మాట్లాడి సమస్య ఆరా తీశారు. 12 శాతం గా ఉంటే తేమ శాతం ఎక్కువగా ఉంటే సిసిఐ కొనుగోలు చేయడం లేదని, ప్రైవేట్ వ్యాపారస్తులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తు న్నారని రైతులు ఎమ్మెల్యే దృ ష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, సీసీఐ అధికారులు తదితరులతో మా ట్లాడి పరిష్కారానికి చేపట్టారు. తేమ శాతం 8 నుండి 12 కంటే ఎక్కువ ఉంటే ప్రైవేట్ వ్యాపా రస్తులు క్వింటాలుకు రూ.6,9 50 రూపాయలకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం జరిగే లా ఎమ్మెల్యే చర్యలు చేపట్టా రు. దీంతో కొనుగోలు సాఫీగా ప్రారంభమయ్యాయి. దీంతో రై తులందరూ ఎమ్మెల్యేకు ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు.



# వలపు వలతో ఎనిమిది లక్షల స్వాహా





ఏర్పాటు చేసిన పాత్రికా సమా వేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బాధితుడు తన వివాహానికై ఆ న్లైన్ లో యుట్యూబ్ ద్వారా వివాహ వధువుల కొరకై శోధి స్తున్న సమయంలో కృష్ణవేణి అనే అమ్మాయి ఫోటోతో యూ ట్యూబ్ లో రూపవత్ శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి బాధితునికి పరిచయమై కృష్ణవేణి అనే అ మ్మాయి ఉందని నమ్మబలికి మాలోత్ మంజి అనే మోస గా ని పరిచయం చేశాడు. ప్రధాన నిందితుడు మాలోత్ మంజి బాధితున్ని కృష్ణవేణి అనే అ మ్మాయి పేరుతో, మహిళ గొం తుతో మాట్లాడి తను ఒక ధన వంతురాలని తన ఆస్తులు కో ర్టు లో చిక్కుకున్నాయని నమ్మ బలికి, లాయర్ కి డబ్బులు ఇ వ్వాల్సి వస్తుందని, వారి వివా హం తర్వాత తన ఆస్తులను తన వ్యాపారాన్ని బాధితుడు పూర్తిగా చూసుకోవాలి అని చెప్పి, అతని వద్దనుండి విడత లవారీగా ఎనిమిది లక్షల రూ పాయలను మోసం చేసి తస్క రించడం జరిగింది అని తెలిపా రు. అదేవిధంగా తనకు బంగా రం వ్యాపారాలు ఉన్నాయని వాటన్నింటిని నువ్వే చూసు కోవాలని నమ్మించడం జరిగింది అని తెలిపారు. ఈ సంద ర్భం లో మహిళ గొంతుతో మా ట్లా డిన ప్రధాన నిందితుడి మో సం లో పడిన బాధితుడు తన కు విడుతలవారీగా ఎనిమిది లక్షలు ఇచ్చి మోసపోవడం జ రిగిందని 1930 ద్వారా సైబర్ ఫిర్యాదు చేయగా, ఈనెల 25 న ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసి విచారణ చేపట్టి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎ స్ ప్రత్యేక ఆదేశాల మేరకు, సైబర్ సెల్, వన్ టౌన్ పోలీ సుల ఆధ్వర్యంలో ఏర్పాటు చే యబడిన ప్రత్యేక బృందం సూర్యాపేట జిల్లా వద్ద నుండి ముగ్గురు నిందితులను పట్టుకో ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మీరు వద్దనుండి ఒకటిన్నర లక్షల రూపాయల నగదు మరియు మూడు మొ బైల్స్ ఫోన్ లను స్వాధీనం చే సుకోవడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డబ్బు పి ఎస్ %ఇఖాం% ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సైబర్ సెల్ ఎస్ ఐ గోపికృష్ణ, వన్ టౌన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గోకుల్ జాదవ్, హెడ్ కానిస్టేబుల్ ఏ రమేష్, ఐటీ సెల్ కానిస్టేబుల్ అన్వేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలన అందరి బాధ్యత - జిఎం రాధాకృష్ణ..




**మందమర్రి , అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ ప్రసంగిస్తూ సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ సంస్థలలో సోమవారం నుంచి వారం రోజుల పాటు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం 1987వ సంవత్సరంలో సింగరేణి కంపెనీలో నిఘా విభాగం (విజిలెన్స్ విభాగం) ఏర్పాటు చేయబడినది అని అన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న ఐ.ఆర్.టి.ఎస్ ఆధ్వర్యంలో ఈ విజిలెన్స్ విభాగం పనిచేస్తుందని తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయడం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. సింగరేణి సంస్థలో ఏమైనా అక్రమాలు జరుగుతున్నట్లు ఉద్యోగులు, కార్మికులు, అధికారులు గుర్తిస్తే వెంటనే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయి అని దేశ ప్రగతికి అవరోధం అయిన అవినీతిని నిరోధించే బాధ్యత ఏ కొద్ది మంది మీదనో వదిలివేయకుండా ప్రతి ఉద్యోగి అవినీతి వలన దేశానికి సంస్థలకు జరిగే నష్టాన్ని గుర్తించి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. ఇందులో భాగంగా సింగరేణి స్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అధికారులు ఉద్యోగులచే విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జిఎం విజయ్ ప్రసాద్ ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సి.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రటరీ రవి, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, జిఎం ఆఫీస్ హెచ్.ఓ.డి.లు ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కుల దురహంకార హత్యకు గురైన తలండి శ్రావణి (రాణి) కుటుంబానికి న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం...



**చింతలమానేపల్లి:అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి):** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ మహిళ తలండి శ్రావణి 2025అక్టోబర్ 18న,కుల దురహంకార హత్యకు బలయ్యారు. తలండి శ్రావణి (రాణి), 21 సం?, ఎస్టీ (పర్దాన్), శివార్ల శేఖర్, బీసీ (బెస్త)ల వివాహం 2024అక్టోబర్ 09న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివాలయంలో జరిగింది. ఈ రెండు కుటుంబాలు కుమురంభీం అసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఎదురెదురు ఇళ్లల్లో నివసిస్తున్నాయి. ఈ వివాహానికి శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, తో పాటు కుటుంబం అంగీకరించలేదు. దీనితో వీరిద్దరూ శివార్ల శ్రావణి (రాణి) తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. శ్రావణి చనిపోయే సమయానికి నిండు గర్భిణీ. 9 మాసాలు నిండాయి. తెల్లవారితే బిడ్డకు జన్మనిచ్చేది. ఇది గమనించిన మామ శివార్ల సత్తయ్య బిడ్డకు జన్మనివ్వకూడదనే, వారసుడు అవుతారని, ఉద్దేశ్యంతో పథకం ప్రకారం 2025అక్టోబర్ 18న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె మర్మాంగంపై, కడుపులోకత్తితో పొడిచి, గొడ్డలితో నరికాడు. ప్రాణభయంతో పారిపోతున్న ఆమెను వెంటాడి గొడ్డలితో తల నరికి అతి కిరాతకంగా హత్య చేశాడు. సత్తయ్యకు తోడుగా ఆయన పెద్ద కుమారుడు శివార్ల కుమార్, కోడలు కవిత, కుటుంబ సభ్యులు ఈ హత్యలో పాల్గొన్నారు. శ్రావణి భర్త శేఖర్ అత్తమామలతో కలిసి తన స్వంత వాహనమైన టాటా మ్యాజిక్ లో కట్టెలు తీసుకురావడానికి అడవికి వెళ్లాడు, పథకం ప్రకారమే శేఖర్ అత్తమామాలను అడవికి తీసుకువెళ్లినట్లు అనుమానం ఉంది. అతి కిరాతకంగా చంపిన శ్రావణి మామ శివార్ల సత్తయ్య, కుటుంబ సభ్యులు శివార్ల కుమార్, శివార్ల కవితలపై అట్రాసిటీ కేసుతో పాటు జీవిత ఖైదు, ఉరి శిక్ష విధించాలని, సత్తయ్యకు ఉన్న ప్రభుత్వ భూమిని శ్రావణి కుటుంబానికి ఇప్పించాలని, ప్రభుత్వ పరంగా ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, ఒక ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి ఆదుకోవాలని కోరుతున్నాము.

**మా ప్రధాన డిమాండ్స్ :**

1. శ్రావణితో పాటు కడుపులో ఉన్న పాప కూడా హత్యకు గురయ్యారు. కావున రెండు హత్యలకు సంబంధించిన కేసులు పెట్టాలి.
2. ఎఫ్ఐఆర్ లో కుటుంబ సభ్యుల పేర్లు లేవు. అందరి పేర్లు పెట్టాలి.
3. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేయాలి.
4. శ్రావణి భర్త అయిన శేఖర్ పాత్ర ఉంది, కావున శేఖర్ ను కూడా అరెస్ట్ చేయాలి.
5. వెంటనే జిల్లా కలెక్టర్ గా మీరు గ్రామాన్ని సందర్శించాలి.
6. గెర్రె గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి.
7. శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.
8. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి.
9. శ్రావణి కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి.
10. శ్రావణి కుటుంబానికి 5 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలి.
11. కుల దురహంకార ఆగడాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.
12. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా అధికారులు నిర్వహించాలి.

## ఆర్ఎస్ఎస్ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుంది

**మంచిర్యాల ,27,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్స హిస్తుందని ఆర్ఎస్ఎస్ నాయకులు తెలిపారు .రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతవసంతాల సంద ర్భంగా మంచిర్యాల పట్టణంలో సోమవారం సాయంత్రం “ పథసంచలన్” కార్యక్రమాన్ని నిర్వ హించారు. మంచిర్యాల పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ఉన్న ఇండియన్ పెట్రోల్ పంపు వెనకాల ఉన్న స్థలం నుంచి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు సాంప్రదాయ ఆర్ఎస్ఎస్ గణ వేషధారణలో కర్రలకు కట్టిన కాషాయ జెండా ను చేత పట్టుకొని వరుస క్రమంలో ఈ పథ సంచలనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు వక్తలు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ భారతదేశంలో ఇది ఒక హిందూ జాతీయ వాద సంస్థ అని, కేశవ్ బలిరాం ఈ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925లో విజయదశమి న మొదలు పెట్టారనని తెలిపారు. హిందూ సమాజాన్ని “బలోపేతం చేయడానికి” హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుందని ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో యూరోపియన్ మితవాద సమూహాల నుండి ప్రారంభ ప్రేరణ పొందిందన్నారు . క్రమంగా ఈ ఆర్ఎస్ఎస్ ఒక ప్రముఖ హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగిందని, అనేక అనుబంధ సంస్థలకు దారితీసిందని,



దాని సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి అనేక పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లను స్థాపించినట్లు తెలిపారు . ప్రారంభ ప్రేరణ హిందూ క్రమశిక్షణ ద్వారా పాత్ర శిక్షణ ఇవ్వడం, భారతీయ హిందూ సమాజాన్ని ఒక హిందూ రాష్ట్ర (హిందూ దేశం) గా ఏర్పాటు చేయడం. ఈ సంస్థ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుందన్నారు హిందూ సమాజాన్ని “బలోపేతం చేయడానికి” హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుందని తెలిపారు ఆర్ఎస్ఎస్ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హిందూ సమాజాన్ని బలోపేతం చేయడానికి హిందూ భావజాలాన్ని చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమానికి ముందుగ ఆర్ఎస్ఎస్ సంస్థ ఆవిర్భావ కర్త కేశవ్ బలిరాం హెడ్గేవార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ఎస్.ఐ

**జన్నారం,అక్టోబర్27(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఎస్.ఐ గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పాలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని,అలాంటి చర్యలు ప్రాణాంతక ఫలితాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. కావున మద్యం సేవించి వాహనాలు నడప రాదని అలా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిస్కారం చేయాలని ప్రజా పిర్యాదుల విభాగం లో భాగంగా....

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం...**

**దహెగాం మండలం కల్వడా గ్రామ 50మంది రైతులు....**

**చింతలమానేపల్లి,:అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి ):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం కల్వడా గ్రామ నిరుపేద రైతులు దాదాపు 50మంది ప్రజా పిర్యాదులో భాగంగా జిల్లా కలెక్టర్ కు భూ సమస్య లు పరిష్కరించాలని రైతులు వినతి పత్రం ఇచ్చినారు. అనంతరం రైతులు భూ సమస్యలు కలెక్టర్ కు వివరించారు. మేము గత 70సంవత్సరాలనుండి, కల్వడా శివారులో గల సర్వే నంబర్, 171,లో తాతల కాలం నుండి కాస్తూ, సాగు చేస్తూఎస్టీ (లంబాడి) కులానికి చెందిన కుటుంబాలు పోషిస్తూజీవనో పాధి గడుపుచున్నామని, వ్యసాయం భూములలో ఇండ్లు నిర్మించుకొని స్థిర నివాసం ఉంటున్నామని, మా భూములను మాకు తెలియకుండా కల్వడా గ్రామ భూ కబ్జాదారుడు, రెవిన్యూ అధికారుల అండతో మాకు తెలియకుండా ధరణిలో పట్టా చేసుకున్నారని, భూకబ్జా దారునికి సహకరించిన రెవిన్యూ సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోని, పట్టాలు రద్దు చేయాలని, అదే విదంగా 20కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని భూ కబ్జా దారుని వల్ల ప్రాణ హాని ఉందని, మేము కాస్తూ, సాగు చేసుకున్న భూములకు భూకబ్జా దారునికీ ఏ విదంగా పట్టాలు ఇచ్చారాని, అదే భూకబ్జా దారుని కుటుంబ సభ్యులపై ఉన్న పట్టాలు రద్దు చేస్తూ, క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి కబ్జా దారునిపై చర్య తీసుకుని, మాకు న్యాయం చేయాలని, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి విషయం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, మాకు ఈ సమస్య ఇంతవరకు మా దృష్టికి రాలేదని, భూ సమస్యలు పరిస్కారం, అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారని రైతులు తెలిపారు...ఈ కార్యక్రమంలో దహెగాం మండలం కల్వడా గ్రామ (లంబాడి ),,, రైతులు పాల్గొన్నారు.



# కులదురహంకార హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి!

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం సమర్పణ**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్:** ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుల దురహంకారానికి బలైన తలండి శ్రావణికి కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి గారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ! ఈ నెల 18 వ తేదిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ కోయ తెగకు చెందిన యువతి తలండి శ్రావణి (21)అదే గ్రామా నికి చెందిన శివార్ల సత్తయ్య( బిసి కులం) చేత కులోన్మాద హత్యకు గురయ్యారు.ఆ మర్నాడు ఆది వాసీ హక్కుల సంఘాలుగా,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆ గ్రామా న్ని సందర్శించామని అన్నారు. తలండి శ్రావణి కుటుంబ సభ్యు లు గ్రామస్తులు పలు అంశాలను మా దృష్టికి తెలియజేశారు. ఈ విధంగాతలండి శ్రావణి అదే గ్రామానికి చెందిన శివార్ల శేఖర్ ను కులాంతర వివాహం చేసుకుందనే కారణంతో శివార్ల శేఖర్ కుటుంబ సభ్యులు ఆమెను తక్కువ కులం వ్యక్తిగా చూస్తూ ఇంట్లోకి రానివ్వ కుండా అంటరానితనం పాటిం చారని పాటించారు.అంతటితో ఆగకుండా శివార్ల సత్తయ్య కుటుంబం కుట్రపన్ని కుల ఉన్మా దంతో తలండి శ్రావణిని అతి కిరాతకంగా హత్య చేశారని అన్నారు.నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన తలండి శ్రావణి కుల దురాహంకారా హత్య దుర్ఘటనకు సభ్య సమాజానికి కలాంకము.నేటికి తలండి శ్రావణి కుటుంబం ప్రమాదంలోనే ఉంది ఈ ఘటమలో పాల్గొన్న నిందితు లను కఠినంగా శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి శ్రావణి కుటుంబానికి రక్షణ కల్పించి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరం న్యాయ విచారణ జరపాలని, యువతి కుటుంబానికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి మూడెకరాల వ్యవసాయ భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,25 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులాం తర,మతాంతర వివాహాలు చేసు కున్న వారిని రక్షించేందుకు నూత న చట్టాలు చేయాలని,కుల వ్యవ స్థను రద్దు చేస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశా రు.తక్షమే సమస్యలను పరిష్క రించాలని కోరారు.ఈ కార్య క్రమంలో గోండ్వానా ఆదివాసి కోయా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోయం చిన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట సతీష్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి,బీసీ యువ జన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్,ఆదివాసి సం ఘం నాయకులు పెందూర్ రాజేష్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి పోషమల్లు,స్త్రీ విముక్తి మహిళా సంఘం రాష్ట్ర నాయకు రాలు లావణ్య,పిడిఎస్యు విజ్ఞం భన మహేష్,తలండి మధుకర్ మేడి సతీష్,పెద్ది సంతోష్, ఆది వాసీ,ప్రజా సంఘాలనాయకులు పాల్గొన్నారు.

# బిజెపి వేమనపల్లి మండలం ఏటా మధుకర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**మంచిర్యాల ,27,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా బిజెపి వేమనపల్లి మండల ఏటా మధుకర్ కుటుంబానికి బిజెపి పార్టీ ఎప్పుడు అండగానే ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సోమవారం ఆయన కార్యాలయం లో ఇటీవల ఆత్మ హత్యకు పాల్పడిన ఏటా మధుకర్ కుటుంబ సభ్యులు అలాగే బిజెపి వేమనపల్లి మండల నాయకులు, కార్యకర్తలు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఏటా మధుకర్ ఆత్మలిహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, మధుకర్ కుటుంబ సభ్యులకు మరొక సారి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు .బిజెపి పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగానే ఉంటుందని, మీరు అధైర్య పడకండి ,ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి, అలాగే మీ జిల్లా అధ్యక్షుడు దృష్టికి కూడా తీసుకు వెళ్ళండని కుటుంబ సభ్యులకు తెలిపారు. . వెంటనే స్పందించడానికి ఎల్లప్పుడూ తాము సిద్ధంగానే ఉంటామని , రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చనిపోయిన ఏటా మధుకర్ కేసు విషయంలో తప్పకుండా న్యాయం గెలుస్తుందని, దాని గురించి చింతించకండని, న్యాయం జరిగేంత వరకు పార్టీ తరపున మీకు అండగానే ఉంటామన్నారు. అలాగే బిజెపి వేమనపల్లి మండల కార్యకర్తలు రాజకీయ ఒత్తిళ్లకు భయపడవద్దని, మీకు పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుంది, బిజెపి కార్యకర్తలు ఎప్పుడైనా పోరాటానికే సిద్ధంగా ఉండాలన్నారు . కేసులకు భయపడకూడదని, ప్రతీ కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, మీకు కూడా ఎలాంటి సమస్య, ఆపద వచ్చిన నా దృష్టికి అలాగే జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకురావాలని వెంటనే స్పందిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి , వేమనపల్లి మండల సంరచన ప్రభారి రాపర్తి వెంకటేశ్వర్లు , బీజేవైఎం మండల అధ్యక్షుడు కంపెల అజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, కొప్పుల మధునయ్య, బిజెపి మండల నాయకులు బైరి వెంక గౌడ్, కొత్తూరి పోచయ్య, ఏటా భీమయ్య, ఎస్టి మోర్చా అధ్యక్షులు కుర్మ లస్మయ్య, జంపం బుచ్చయ్య, కట్ల అనిల్, తిరుపతి, ఏటా వెంకటేష్, ఏటా రవికుమార్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం...

**వాంకిడి,అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):** వాంకిడిమండలం లోని బాంబర గ్రామపంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ హయం లో నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది, గ్రామీణ క్రీడాకారులను వివిధ క్రీడలలో తమ ప్రతిభను వెలికి తీయడానికి మండలాల వారీగా క్రీడ ప్రాంగణాలలు ఏర్పాటు చేశారు, గిరిజన యువకులు జిల్లా రాష్ట్రస్థాయిలలో తమ క్రీడా ప్రతిమను నిరూపించు కోవడానికి గత ప్రభుత్వం క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని బాంబర నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది, గ్రామీణ క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం ఉన్న ఉండి లేనట్టుగా మారింది, ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిందిగా క్రీడాకారులు కోరుతున్నారు.

# జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు




**మంచిర్యాల, 27, అక్టోబర్ ( ప్రజా జ్యోతి ):** జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంచిర్యాల జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల్లో భాగంగా సోమవారం షేక్ పెట్ డివిజన్ ఎన్నికల కార్యాలయంలో శక్తి కేంద్ర ప్రముఖ్ లు, శక్తి కేంద్ర ప్రబారీలు, బూత్ అధ్యక్షులతో సమావేశంఉ నిర్వహించి జరగబోయే ఎన్నికల్లో నిర్వహించాల్సిన ప్రచారం పై మంచిర్యాల జిల్లా మాజీ పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి దిశ నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ కంటెస్టెంట్ అభ్యర్థి శ్రీనివాస్ గోమాసే , మాజీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల శ్రీనివాస్ , రామగుండం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి లు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసమే పోలీసులు.

**లక్షెట్టిపేట, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):** సమాజ శ్రేయస్సు కోసమే పోలీసులు అనిఎస్సై గోపతి సురేష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపతి సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పని చేయడమే పోలీస్ గొప్పతనమన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ సమాజ హితం కోసం పని చేసి ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని వివరించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర మరువలేనిదన్నారు. నేటి సమాజంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ న్యాయం వైపే నడుస్తుందని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు అమర పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బెజ్జూర్ లో పోలీస్ అమర వీరుల స్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని క్యాండిల్ ర్యాలీ

**పోలీస్ సిబ్బంది,యువకులు, వ్యాపారులు, నాయకులతో కలిసి పాల్గొన్న ఎస్ఐ సర్తాజ్ పాషా**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 27ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని మండల కేంద్రంలో పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ సిబ్బంది,యువకు లు,వ్యాపారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులతో కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన ఎస్సై సర్ సర్తాజ్ పాషా ఈ క్యాం డిల్ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వరకు కొనసాగిందని తెలిపారు.జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల స్మర ణ దినోత్సవాన్ని పురస్కరించు కొని ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కొవ్వొ త్తులతో ర్యాలీ నిర్వహించామని అన్నారు.అనంతరం ఎస్సై సర్తాజ్ పాషా మాట్లాడుతూ! పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువ లేవని అన్నారు.వారి సేవలను కొనియాడుతూ పోలీస్ అమర వీరులను స్మరించుకున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు విధినిర్వహణలో పోలీసులు చేసిన సేవలు మరువలేనివాని అన్నా రు.పారదర్శకతతో జవాబుదారీ తనంతో సేవలు అందిస్తూ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరులను కోల్పోవడం బాధాకర మని అన్నారు.వారులేని లోటును జీర్ణించు కోలేమని అన్నారు.ప్రాణా లు కోల్పోయిన పోలీస్ అమర వీరులత్యాగాలు మరువలేనివని వారు మాతో శాశ్వతంగా లేనప్పు టికీ ఎప్పటికీ మా మదిలోనే శాశ్వతంగా ఉంటారని ఎస్సై సర్తాజ్ పాషా అన్నారు. విధి నిర్వహణ లో అసువులు బాసి అసాంఘిక శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పో యిన పోలీసు సిబ్బందిని స్మరిం చుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వ హించుకుంటా మని అన్నారు.ప్రజా శాంతి భద్రత ను కాపాడటంలో,గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో పోలీసులు నిరంతరం కృషి చేస్తు న్నారని ప్రజలతో సత్సంబంధాలు నెల కొల్పి,సామాజిక సేవల్లోను పోలీసులు ముందుండి పనిచేస్తు న్నారని ఎస్సై సర్తాజ్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు,వ్యాపారస్తులు, యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లక్కీడ్రా నిర్వహణ అదృష్టానికి పరీక్ష!

**- హెూరా హెూరీగా మద్యం దుకాణాల కేటాయింపు**

**- ఉత్కంఠంగా ఎదురుచూసిన వ్యాపారులు**



**మంచిర్యాలరూరల్ అక్టోబర్ 27 ప్రజాజ్యోతి:** నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం లక్కీ డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయింపు జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ లో గల పి.వి.ఆర్. గార్డెన్స్ లో నిర్వహించిన లక్కి డ్రా నిర్వహణ కార్యక్రమానికి ఆబ్కారీ, మధ్య నిషేధ శాఖ అధికారి నంద గోపాల్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ విధానం ద్వారా దుకాణాలు కేటాయించడం జరుగుతుందని,జిల్లాలో మద్యం దుకాణాల కొరకు 1 వేయి 712 దరఖాస్తులు దాకలయ్యాయని ,73 దుకాణాలకు లక్కీ డ్రా ద్వారా కేటాయింపు జరిగిందని తెలుపుతూ, నూతన మద్యం పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు చేశామని, దుకాణాల వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేయడం జరిగిందని, లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ,పారదర్శకంగా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫోటో,వీడియో చిత్రీకరించామని , టోకెన్ కలిగి ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతి లభించిందని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించామని,దుకాణం పొందిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.





# డిగ్రీ ఫీజు గడువును పెంచాలి.

**పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్.**

**లక్షెట్టిపేట్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువును పెంచాలని పీ డీ ఎస్ యూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువు సోమవారంతో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని, కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీల గడువును పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్,అజయ్, ఆంజనేయులు, విజయ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు మంచిర్యాల పట్టణంలో మంచినీటి సరఫరా ఉండదు

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్**



**మంచిర్యాల, 27,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో రెండు రోజుల పాటు మంచినీటి సరఫరా ఉండదని మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. పట్టణంలో మంచినీటి సరఫరా చేసే ఎల్లంపల్లి పంపు హౌస్ వద్ద, అలాగే ముల్కల్ల పంపు హౌస్ వద్ద అమృత్ స్కీం కింద పాత పైపులైను (డిఆర్‌పి పైప్ లైన్ ) స్థానంలో కొత్త పైపులను (డిఐ పైపులైను) వేసి ఇంటర్ కనెక్షన్ కలుపుతున్న సందర్భంగా ఈనెల 28 మరియు 29 తేదీల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కావున, పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు

# పీపీఆర్ మెమోరియల్ లైబ్ర రీలో చదివి ఆసిఫాబాద్ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం

**సల్మాన్ ఖాన్ ను సన్మానించిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలంలోని పెట్రో ల్ పంపు ఏరియాకు చెందిన సల్మాన్ ఖాన్ పిపిఆర్ మెమోరి యల్ లైబ్రరీలో చదివి ఇటీవల వెలువడిన కోర్టు ఫలితాల్లో ఉత్తీ ర్ణత సాధించి ఆసిఫాబాద్ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించడం అభినంద నీయం అన్నారు. వారి ప్రతిభను గుర్తించి వారిని ఎమ్మెల్యే నివాసం లో పిలిపించి శుభకాంక్షలు తెలి పారు.స్వీట్లు తినిపించి శాలువా తో ఘనంగా సన్మానించి,సత్కరిం చిన సిర్పూర్(టి)ఎమ్మెల్యే పాల్వా యి హరిబాబు,మాట్లాడుతూ! సల్మాన్ ఖాన్ ఇటీవల వెలువడిన ఫలితాల్లో కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించ డం అభినందనీయమని వారి కుటుంబాన్ని శుభాకాంక్షలు తెలి పారు.సిర్పూర్ (టి) తాలూకా యువకులు విద్యావంతులై ఉన్న త చదువులు చదివి మంచి స్థానా ల్లో రాణించి మంచి పదవులు చేపట్టాలని కాంక్షించారు. సల్మాన్ ఖాన్ కోర్టులో జూనియర్ అసిస్టెం ట్ గా ఉద్యోగం సాధించడం శుభ పరిణామం అని అన్నారు.విద్యా భ్యాసిస్తున్న ప్రతి ఒక్కరు సల్మాన్ ఖాన్ ఆదర్శంగా తీసుకో వాలని అన్నారు. మంచిగా చదివి పట్టుదలతో ఉద్యోగ సాధనకై కృషి చేయాలని, దేన్నైనా పొందాలంటేఏదో ఒకటి త్యాగం చేయవలసి ఉంటుందని అన్నారు.

# వాట్సాప్‌కి ఆన్లైన్ లింకులను పంపించి సైబర్ మోసాలకు పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్

**కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన సిఐ బాలాజీ వర ప్రసాద్, సైబర్ క్రైమ్ బృందం**

**పట్టణ సీఐ బాలాజీ వరప్ర సాద్, సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందించిన ఎస్పీ కాంతి లాల్ పాటిల్, ఏఎస్పి చిత్త రంజన్**

**సిర్పూర్(టి) అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పట్టణ పోలీస్ స్టేషన్ లో సైబర్ క్రై మ్ వారు వివిధ లింకులు పంపిం చి మోసం చేశారని మోసపోయిన వారు ఫిర్యాదు చేయడంతో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్,ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ బాలాజీ వరప్రసాద్, సైబర్ క్రైమ్ బృందంతో కలిసి రంగంలో దిగి ఆన్లైన్ లో డబ్బులు పోగొట్టుకున్న కంప్లైంట్ దారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిగుర్తు తెలియని వ్యక్తులు ఆన్లైన్లో మోసం చేసి తన అకౌంట్ నుండి1,66,000/-రూపా యలు మోసం చేసి తీసుకోగా అం దులో నుండి 60,000/- రూపా యలు ఫ్రీజ్ చేయించామని అన్నా రు.ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ బాలాజీ వర ప్రసాద్, సైబర్ క్రైమ్ బృందం ఆ డబ్బులు ఏ అకౌంట్ కు పోయాయో ఇన్వె స్టిగేషన్ ఆధారంగా తెలుసుకొని ఆ అకౌంట్ ను ట్రేస్ చేసి ఇన్వె స్టేషన్ లో భాగంగా సిబ్బందితో కలిసి గుజరాత్ రాష్ట్రానికి వెళ్లి ఇద్దరు నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ చేసిన నిందితులుపంకజ్ భాయి , తండ్రి లాలజీ కనాని,వయస్సు: 29 సంవత్సరాలు,సల్లు శైలేష్ మకావన, తండ్రి: మావొజి భాయి, వయస్సు: 23 సంవత్సరాలను గుజరాత్ రాష్ట్రంలో23.10.2025 వ తేదీ రోజున అరెస్టు చేసి ట్రాన్సి ట్ వారెంట్ తో అక్కడే తారాపూర్ జడ్జి ముందు ప్రొడ్యూస్ చేశామని అన్నారు. అతని నేరం ఒప్పుదల ఆధారంగా మరొక నిందితులను పట్టుకొని నుండి24.10.2025 తేదీ రోజున ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని వారి నుండి రెండు సెల్ ఫోన్లు సీజ్ చేశామని అన్నారు.ఆ వ్యక్తులు బాధితులను మోసం చేసి ఆన్లైన్లో డబ్బులు వారి అకౌంట్లో నుండి యూపీఐ ఐడి ద్వారా ట్రాన్స్ఫర్ చేయించుకుని బాధితులను మోసం చేశారని అన్నారు.వారు 21.05.2025 తేదీ రోజు నుండి 28.05.2025 వరకు ఎంతో మందిని మోసం చేసి మొత్తం 3,47,000/- రూపాయలు మరియు వాటి



లావాదేవిలు వారి మొబైల్ ఫోన్ లలో ఉన్నాయని తెలిపారు.నిన్న 26.10. 2025 తేదీ రోజున పై ఇద్దరు నిందితు లను రిమాండ్ కు పంపించడం జరిగిందని అన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ! సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి కృషి చేసిన ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ బాలాజీ వరప్రసాద్ మరియు సైబర్ క్రైమ్ బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రజలు సోషల్ మీడియా లేదా వాట్సాప్ లింకులు ద్వారా వచ్చే ఆఫర్లను నమ్మి క్లిక్ చేయకూడ దని అన్నారు.ఎలాంటి లింకులు నమ్మదగిన లింకులను నిర్ధారించు కున్న తరువాతే ఉపయోగించా లని సైబర్ మోసాలు ఎదురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడు తూ!సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇటువంటి మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

# గంజాయి విక్రయితలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి ఒకరిని అదుపులో తీసుకొని15 గ్రాము ల గంజాయి,రెండు బైక్ లు స్వాధీనం

**గంజాయి మొక్కల సాగు అక్రమరవాణా,**
**అమ్మకం వంటి కలాపాలు నిర్వహించే వారిపై**
**చట్టపరమైన చర్యలు తీసు కుంటామని**
**జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)లోని ఈస్గావ్ గ్రామ పరిధి లోని రోడ్డు నెం.11 వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి సోదాలు నిర్వహించి గం జాయి విక్రేతలను పట్టుకున్నారు. ఈస్గావ్ ప్రాంతంలో గంజాయి విక్రయం జరుగుతోందని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, జిల్లాఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదే శాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం సంఘటనా స్థలానికి చేరు కొగా అక్కడినుండి ఇద్దరు వ్యక్తు లు పారిపోవడంతో వారిని వెంబ డించి ఒక్కరిని పట్టుకొని అతని వద్ద నుండి 15 గ్రాముల గంజా యి,రెండు బైకులు స్వాధీనం చేసుకొని ఇస్గాం పోలీస్ స్టేషన్లో అప్పగించామని అన్నారు.ఈస్గావ్ గ్రామానికి చెందిన మండల్ ప్రశాం త్ తండ్రి రావిన్ మండల్,వయసు 33 సం వత్సరాలు వృత్తి రైతు, పట్టుకున్నామని అన్నారు. పారి పోయిన వ్యక్తుల బైక్లను తనిఖీ చేసి పరిశీలించగా మిథున్ మం డల్,రాహుల్ మండల్గా గుర్తించా మని అన్నారు.పారిపోయిన నిందితుల బైక్ ల వివరాలు టీఎస్



20డి5936 గల వ్యక్తి మిథున్ మండల్ ఇతని వద్ద 8 గ్రాముల గంజాయి అదేవిధంగా టీజీ 20 2382 %-% బైక్ యజమాని రాహు ల్ మండల్ ఇతని వద్ద 7 గ్రాముల గంజాయి ఇద్దరి నుండి మొత్తం 15 గ్రాముల గంజాయి మరియు రెండు బైక్‌లు టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసి ఈస్గావ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ! గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు నిరంతరం చర్యలు కొనసాగిస్తు న్నారని తెలిపారు.ఈ దాడిలో ఎస్ఐ క%శీ%ధూరి రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ రమేష్, విజయ్ పాల్గొన్నారు.




# హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

**సిర్పూర్(టి) అక్టోబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ మహిళ తలండి శ్రావణి ఈనెల18వ తేదీన కుల దురహం కార హత్యకు ప్రాణాలు కోల్పో యారని తలండి శ్రావణి (రాణి), 21 సం?, ఎస్టీ (పర్దాన్), శివార్ల శేఖర్, బీసీ (బెస్త)ల వివాహం 09-10-2024న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివాలయంలో జరిగిందని ఈ రెండు కుటుంబాలు దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఎదురెదురు ఇళ్లల్లో స్థానికంగా నివాసం ఉండడం వల్ల ఈ వివాహానికి శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య కుటుంబం అంగీకరించలేదని దీనితో వీరిద్దరూ శివార్ల శ్రావణి (రాణి) తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం చేస్తూ జీవిస్తున్న తరుణంలో నవ మాసాలు నిండిన గర్భని బిడ్డను జన్మ ఇవ్వకూడదనే ఉద్దేశంలో పథకం ప్రకారం ఈ నెల 18వ తేదీ రోజున ఉదయం 11 గంటలకు ఎవరు లేని సమయంలో నవ మాసాల నిండు గర్భిణి తలండి శ్రావణి మర్మాంగం పై కడుపులో గొడ్డలితో అతికిరాతంగా నింది మామ శివార్ల సత్తయ్య, పెద్ద కుమారుడు శివారులో కుమార్, కోడలు కవిత హత్యలో పాలు పంచుకున్నారని అన్నారు.శ్రావణి హత్యకు గురైన సమయంలో భర్త శేఖర్ అత్తమామలతో కలిసి తన స్వంత వాహనమైన టాటా మ్యా జిక్ లో కట్టెలు తీసుకురావడానికి అడవికి వెళ్లారని అన్నారు.పథకం ప్రకారమే శేఖర్ అత్తమామాలను అడవికి తీసుకువెళ్లినట్లు అను మానం ఉందని అన్నారు.శ్రావణి ను అతి కిరాతకంగా చంపిన శ్రావణి మామ శివార్ల సత్తయ్య మరియు కుటుంబ సభ్యులు శివార్ల కుమార్, శివార్ల కవితలపై అట్రాసిటీ కేసుతో పాటు జీవిత ఖైదు విధించాలని కోరారు.సత్త య్యకు ఉన్న ప్రభుత్వ భూమిని శ్రావణి కుటుంబానికి ఇప్పించా లని,ప్రభుత్వ పరంగా శ్రావణి కుటుంబాన్ని 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని కోరారు. అదేవిధంగా శ్రావణితో పాటు కడుపులో ఉన్న పాప కూడా హత్యకు గురయ్యారని అందువల్ల రెండు హత్యలకు సంబంధించిన కేసులు నమోదు చేయాలని,ఎఫ్ ఐఆర్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదని కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు చేయాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పా టు చేసి విచారణ వేగవంతం చేయాలని,శ్రావణి భర్త అయిన శేఖర్ పాత్ర కూడా ఉందని శేఖర్ ను కూడా అరెస్ట్ చేయాలని, వెం టనే జిల్లా కలెక్టర్ తలండి శ్రావణి హత్యకు గురైన గ్రామాన్ని సంద ర్శించాలని,గెర్రె గ్రామంలో అవగా హన సదస్సులు ఏర్పాటు చేయా లని,శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, శ్రావణిని హత్య చేసిన కుటుం బంపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని,శ్రావణి కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని. తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా జిల్లా అధికారులు, పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కుటుంబ సభ్యులతో కలిసిఆందో ళన కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాల శ్రీ ,నేర్పెల్లి అశోక్,ఉపాధ్యక్షులు కోట శ్రీని వాస్,సిపిఎం పార్టీ కాగజ్నగర్ కన్వీనర్ ముంజం ఆనంద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గోడిసెల కార్తిక్,ఉపాధ్యక్షులు పురుషోత్తం,నిఖిల్ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వసాకే సాయి చాపిలే సాయి కృష్ణ ఐద్వా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు వినోద అనిత జిల్లా ఐద్వా కోశాధికారి షాహిన్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కన్న నైతం రాజు, దహేగం మండల అధ్య క్షులు శంకర్,,జిల్లా కమిటీ సభ్యురాలు దూల లక్ష్మి ,శాగం కమల, గ్రామ అధ్యక్షులు మేకల శంకర్,కట్టేకోల హనుమంతు, దహేగాం మండలంలోని గేర్రె చిన్నరాస్పల్లి ఓడ్డుగూడా తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.